# ఆకర్షణ

– బొడ్డపాటి (చెంగల్వ) రామలక్ష్మి

"ఏమిటోయ్ విశేషాలు?" భోజనం చేస్తూ అడిగాడు భార్య సుధని. రోజూ రాత్రి పూట భోజన సమయంలో అలా ఏదో ఒకటి మాట్లాడుతూ తినడం అతడికి అలవాటు. మధ్యాహ్నం భోజనానికి రాడు. పొద్దున వెళ్ళాడంటే రాత్రి తొమ్మిది గంటలకే తిరిగి రావడం. అతని ఉద్యోగంలో తరచు క్యాంపులు కూడా వుంటాయి. అందుకని పొద్దుటి నుంచి జరిగిన విశేషాలన్నీ సుధ భోజనం చేస్తున్నప్పుడు ఏకరువు పెడుతుంది. అప్పుడే వాళ్ళకి కాస్త తీరిగ్గా మాట్లాడుకోవడానికి వీలయ్యే సమయం.

"పొద్దున్నే ఇంటి ఓనర్ వచ్చి ఈ నెల నుంచి వంద రూపాయిలు అద్దె పెంచుతున్నట్టు చెప్పాడండీ! మనమీ ఇల్లు మారిపోదామండీ! ఇప్పటికే తొమ్మిది వందల రూపాయిల అద్దె భరించలేక పోతున్నాం. ఈనెల నుంచి వేయి అవుతుంది. కరెంటు కూడా మీటరు చార్జి పెరుగుతుందట! అదీగాక ఈ వెనుక వైపు పోర్షనులో ఏ సందడీ వుండదు. మీరు ఒకొక్కసారి ఊళ్ళో వుండరు. నేనూ, పిల్లా వుండాలంటే భయంగా వుంటోంది. ఈమధ్య ఈ ఏరియాలో దొంగల భయం కూడా ఎక్కువగా వుంటోంది" అంది సుధ.

"కానీ సుధా! ఈ ఇల్లు రెండు గదులే అయినా అన్ని సౌకర్యాలూ వున్నాయి. మనకి ఇంత మంచి ఇల్లు దొరుకుతుందా చెప్పు!"

"వెదికితే అదే దొరుకుతుంది. ఏది దొరికితే దానిలోనే అడ్జస్టు అవుదాము. ఖర్చు తగ్గించుకోక పోతే ముందు ముందు చాలా కష్టమవుతుంది" అంది సుధ.

సుధ కూడా బి.ఎస్‌సి. చదివింది. ఒక ప్రైవేటు స్కూల్లో టీచరుగా చేస్తోంది. స్కూలు ఇంటికి దగ్గరే. పదింటికి వెళ్ళి మధ్యాహ్నం భోజనానికి వచ్చి మళ్ళీ వెడుతుంది. భార్యా భర్తలిద్దరివీ ప్రైవేటు ఉద్యోగాలు కావడం వల్ల జాగ్రత్తగా చూసి ఖర్చు పెట్టుకోవాలని ఆమె అభిప్రాయం. వారి ఏకైక సంతానం రచన. పదవ తరగతి చదువుతోంది.



### రాశి బెట్టుసరి

ఏ పెద్ద హీరోల పక్కనా నటించక పోయినా చేసిన చిన్న హీరోల సినిమాలు చాలా వరకు బాగా ఆడే సరికి క్రితం సంవత్సరం హీరోయిన్స్ అందరికన్నా ఎక్కువ హిట్లు ఇచ్చిన క్రెడిట్ కొట్టేసింది రాశి. తెలుగు ప్రేక్షకుల టేస్టుకి తగినట్లుగా నడుం కిందా పైనా సమానమైన బరువులున్న రాశి, హీరోయిన్‌గా ఇండస్ట్రీ కొచ్చిన మూడేళ్ళలోనూ రెండు డజన్ల సినిమాలు చేసే సరికి రేటు విషయంలో కాస్త బెట్టుసరిగానే ఉంటోందట!

"సరే నీ ఇష్టం. ఇల్లు చూడు!" అన్నాడు రమేష్. సుధ మర్నాటి నుంచే ఇంటి గురించి విచారణ ప్రారంభించింది. తెలిసిన వాళ్ళందరితో చెప్పింది.

ఆమెకు ఆ ఇల్లు ఎలాగైనా మారిపోవాలనుంది. అద్దె పెరిగిందనే కాదు. వాళ్ళుండే ఇంటికి చుట్టు పక్కల ఇళ్ళు లేవు. విసిరేసినట్టుగా అదొక్కటే పోర్షను. ముందు వైపు ఇంటి వాళ్ళుంటారు. వెనుక వైపు తమ పోర్షను. రాత్రయ్యేటప్పటికి తనూ, రచనా బిక్కు బిక్కుమంటూ వుండాలి. సుధకు బాగా సందడిగా వుండి చుట్టుపక్కల ఇళ్ళు వుండే వీధి లోకి మారాలి అని వుంది.

రెండు రోజుల తర్వాత స్కూల్లో ఒక టీచరుకు తెలిసిన వాళ్ళెవరు ఖాళీ చేస్తున్న ఇంటి గురించి చెబితే సుధ వెంటనే చూసి వచ్చింది.

మూడు గదుల ఇల్లు.అద్దె ఏడు వందలు. మూడు వాటాలు వరుసగా వున్నాయి. ఇది మధ్యది. అయినా గాలీ వెలుతురూ బాగానే వున్నాయి. మంచి నీళ్ళు మూడు వాటాల వాళ్ళూ వంతుల వారీగా పట్టుకోవాలి. బావి కూడా వుంది. అక్కడలా ఎక్కడ పడితే అక్కడ పంపు తిప్పితే నీళ్ళు రావడం, వంటింట్లో సింకు..ఇవేమీ లేవు. అయినా తమ పరిస్థితికి ఆ ఇల్లు, ఆ అద్దె సరిపోతుందనిపించింది. ముఖ్యంగా అటూ,ఇటూ ఇళ్ళు. ఎదురుగా ఇళ్ళు..సందడిగా వుంది. రమేష్ ఊళ్ళో లేకపోయినా తను స్కూల్లో మీటింగేదైనా వుండి రావడం ఆలస్యమైనా రచన ఒక్కత్తి వుండడానికి భయం లేదు. అది బాగా నచ్చింది సుధకు. మర్నాడే రమేష్‌ని తీసుకువచ్చి చూపించింది. ఇప్పటిదుండే ఇంటితో పోల్చితే కొత్తిల్లు. కొంచెం అసంతృప్తిగా అన్పించినా సుధ చెప్పినట్టు ఖర్చు తగ్గించుకోవాలంటే రాజీపడక తప్పదనుకున్నాడు.

ఫస్టు తారీకుకల్లా సుధా వాళ్ళు ఇల్లు మారిపోయారు. రచనకు ఆ వీధిలోనే ఫ్రెండ్ వుండడం వల్ల కలసి స్కూల్‌కి వెడుతోంది. సుధకి ప్రొద్దున్నే నీళ్ళు వంతుల వారీగా పట్టుకోవడం, బావిలో నీళ్ళు తోడుకోవడం కష్టంగానే వున్నా నిద్ర లేస్తూనే అరమరికలు లేకుండా గుమ్మంలో గుమ్మం. అటుపక్క వాళ్ళూ, ఇటుపక్క వాళ్ళూ మాట్లాడుతుంటే బావుందనిపించింది. తను కొలువు చేసే స్కూలుకి ఈ ఇల్లు దూరమే. వంట చేసి తమ ముగ్గురికీ కేరియర్‌లో పెట్టడం కూడా అదనపు పని ఈ ఇంట్లో. ప్రొద్దున స్కూలుకి వెడితే మళ్ళీ సాయంత్రమే రావడం.

సామానంతా ఒక పద్ధతిగా సర్దుకునేటప్పటికి వారం రోజులు పట్టింది. ఈలోపల ఇరుగుపొరుగు గురించి కూడా ఒక అవగాహన వచ్చింది.

ఒకరోజు రాత్రి భోజనం చేస్తూ రమేష్ "ఏమిటోయ్ విశేషాలు?" అనడిగాడు సుధని.

"ఈ ఇల్లంతా బాగానే వుంది. కాని ఇటు పక్క,




అటు పక్క చదువు వాతావరణం అస్సలు లేదండీ! ఇటు పక్క ఇంట్లో మొగుణ్ణి వదిలేసి పుట్టింట్లో వున్న కూతురు. ఆటు ఇంట్లో టెన్త్ ఫెయిలయ్యి ఇంట్లో ఖాళీగా వుంటూ టి.వి. సినిమాలు చూస్తూ పెళ్ళి కోసం కలలు గంటున్న అమ్మాయి. వీళ్ళని చూసి రచన ఎలా తయారవుతుందో! అసలే ఈ సంవత్సరం పదవ తరగతి ఆది" అంది.

"ఏదో ఒక దిగులు పెట్టుకుని మనసు పాడు చేసుకోకు. దానికి స్కూలు, ట్యూషన్లతోనే సరి పోతుంది. వాళ్ళనీ, వీళ్ళనీ చూసే టైమెక్కడుంది దానికి?"అన్నాడు రమేష్.

*** *** ***

ఆ రోజు పొద్దుట్నించీ వర్షంగా వుంది. మబ్బు మూసుకుపోయి వుంది. వాతావరణం ఎలా వున్నా ఉద్యోగానికి వెళ్ళక తప్పదు కదా! రమేష్ తొమ్మిదింటికే వెళ్ళిపోయాడు. సుధ కూడా తయారవుతోంది. రచన "అమ్మా! సోమవారం టెస్టు వుందే! ఇవాళ ఇంట్లో వుండి చదువుకుంటాను" అంది. వర్షం వచ్చిందంటే వాళ్ళు వుండే రోడ్డంతా బురదగా అడుగు పెట్టడానికి వీల్లేకుండా వుంటుంది. 'పోన్లే!పాపం. చదువుకుంటుంది!' అనుకుని సుధ సరేనంది.

సుధ స్కూలుకి వెళ్ళిపోయింది. ఇంట్లో ఎవ్వరూ లేరు. బైట ఉరుములు, మెరుపులు..జోరుగా వర్షం.



## ట్వింకిల్ ఖన్నా రేటింగ్

ఇంటర్నేషనల్ ఖిలాడి, జుల్మి సినిమాల్లో తనతో కలిసి హీరోగా నటిస్తున్న అక్షయ్ కుమార్‌కీ తనకీ గల సంబంధాన్ని గురించి తప్ప మరిక ఏ విషయాన్నైనా అడగమని ముందుగానే చెప్తోంది ట్వింకిల్ ఖన్నా. సరే ఫీల్డులో ఏ స్థానంలో వున్నావనుకుంటున్నావని అడిగితే కాజోల్, మనీషా, కరిష్మాలు మాత్రమే తన కంటే ముందున్నారనీ, రాణీ ముఖర్జీ, ప్రీతి జింటా లాంటి వాళ్ళంతా తనతో సమాన స్థాయిలో ఉన్నారనీ రేటింగ్ ఇచ్చింది.

రచన తలుపు ఎప్పీ వేసేసింది. ఆమె మనసు ఆనందంతో గంతులేస్తోంది. రచనా వాళ్ళుండే ముందు గదికీ, పక్క పోర్షను గదికి మధ్య తలుపు వుంది. ఆ తలుపు సందులో నుంచి పక్క ఇంట్లో జరిగేవన్నీ కన్పిస్తుంటాయి. పక్కింటావిడ కూడా దగ్గరలో వుండే కాన్వెంటులో చేస్తోంది. ఆవిడా స్కూలుకి వెళ్ళిపోయింది. భర్తని వదిలేసిన అమ్మాయి ఆ ఇంట్లో వుంటోంది. అప్పుడే వాళ్ళ మేనమామ వచ్చాడు. వాళ్ళిద్దరూ తలుపులు వేసుకుని ఒకరికొకరు దగ్గరగా. రోజూ ఇదే వరస. తల్లి వంటింట్లో పనిలో వున్నప్పుడు రచన పుస్తకం పట్టుకుని అటే చూస్తూ వుంటుంది.

రచనకు వాళ్ళని చూస్తుంటే టైమ్ తెలియడం లేదు. ఒంట్లో ఏవో ప్రకంపనలు. ఒళ్ళు వేడెక్కిపోతోంది. పన్నెండున్నర దాకా అలాగే చూస్తూ కూర్చుంది. ఇంతలో తలుపు శబ్దమైంది. పుస్తకం చేతిలో పట్టుకునే రచన వెళ్ళి తలుపు తీసింది. గుమ్మంలో తల్లి. వర్షంగా వుండడం వల్ల మధ్యాహ్నం సెలవిచ్చేశారు. వచ్చేసింది.

"ఇంకా స్నానం చేయలేదా?" అంది కూతుర్ని చూస్తూ.

"లేదమ్మా! చదువుకుంటున్నాను" అంది రచన.

"సరే! తొందరగా స్నానం చేసిరా! భోజనం చేద్దాం" రచన అలాగేనంటూ స్నానం చేసి వచ్చింది. ఇద్దరూ కలిసి భోజనానికి కూర్చున్నారు. భోజనం అయ్యింది. ఇంక ఆ తలుపు వైపు వెళ్ళలేదు. పడుకుంది. కానీ కళ్ళ ముందు వాళ్ళే కన్పిస్తున్నారు. ఏమీ చదవాలన్పించడం లేదు. నిద్ర రావటం లేదు. పక్కింటి తలుపు తీసుకుని ఆ అబ్బాయి బైటికి వెళ్ళిపోయాడు. రెండు గంటలకి ఆవిడ కూడా స్కూలు నుంచి వచ్చేసింది. వాళ్ళెంత జాగ్రత్తగా మేనేజ్ చేస్తున్నారో ఆవిడకు తెలియకుండా! దొరికిపోతే ఏం చేస్తారో!

మర్నాడు ఆదివారం. ఆ ఒక్క రోజే ఉద్యోగస్తులకు ఆటవిడుపు. సుధ నెమ్మదిగా నిద్ర లేచింది. రమేష్ ముందు రోజే ఊరు వెళ్ళాడు. ఆరోజు కూడా రానని చెప్పాడు. 'తనూ, రచనానే కాబట్టి సింపుల్‌గా ఏదో ఒకటి చేసేయవచ్చు' అనుకుంటూ పక్కింటమ్మాయితో మాట్లాడుతూ కూర్చుంది. పక్కింటావిడ స్టడీ అవరుందని వెళ్ళిపోయింది. సుధ వంట చేసేసి పదింటికి రచనతో "నేను బాత్‌రూమ్‌లో బట్టలు ఉతుకుతూ వుంటాను. నువ్వు చదువుకో. టీవీ పెట్టకు. మధ్యాహ్నం టీవీలో సినిమా పెట్టుకుందువు గాని. ఇప్పుడు చదువుకో" అని చెప్పి లోపలికి వెళ్ళిపోయింది.

యధా ప్రకారం ప్రక్కవాటాలో మేనమామ–మేనకోడలు ప్రహసనం మొదలు. రచన ఎప్పటిలాగానే కుర్చీ అక్కడ వేసుకుని పుస్తకం పట్టుకుని కూర్చుంది. తల్లి బట్టలుతకటం మొదలుపెట్టిందంటే ఇప్పుడప్పుడే రాదని ధైర్యం. ఎప్పటిలానే చూస్తూ కూర్చుంది. మధ్య మధ్యలో తల్లి వస్తుందేమోనని వెనక్కి తిరిగి లోపలికి చూస్తోంది. ఒక అర్ధగంట పోయాక సుధ దాహం వేస్తోంటే మంచినీళ్ళు త్రాగుదామని లోపలికి వచ్చింది. రచన పక్కింట్లోకి చూస్తూ కన్పించింది. తను వంటింట్లోకి రావడం గమనించలేదు. సుధ మెల్లిగా వెళ్ళి రచన వెనుక నిలబడి, ఏం చూస్తోందా తదేకంగా అని కొంచెం వంగి చూసింది. స్పష్టంగా కన్పిస్తున్నారు. మంచం మీద ఇద్దరూ కిలకిలా నవ్వుతూ ఒకరికొకరు దగ్గరగా కూర్చుని కన్పిస్తున్నారు.


సుధ మనసంతా ఏదోగా అయిపోయింది. అయితే నిన్నంతా కూడా రచన ఇలాగే గడిపిందన్నమాట! నెమ్మదిగా వెనక్కి తిరిగి మధ్య గదిలో తాడు మీద వున్న చీరను తీసి రచన వంక వారగా చూస్తూ కొంచెం చప్పుడు చేస్తూ తీసింది. రచన ఒక్కసారి ఉలిక్కిపడి వెనక్కి తిరిగి తల్లిని చూసి పుస్తకంలో తల దూర్చింది. సుధ ముందు గదిలోకి వచ్చి "రచనా! కుర్చీ ఇటు వేసుకుని కూర్చో. గాలి వస్తుంది"అంది మామూలుగా. రచన లేచి తల్లి చెప్పిన చోట కూర్చుంది. తనని తల్లి చూసిందని రచన గ్రహించింది. ఏమైనా అంటుందేమోనని భయపడింది.

సుధ బాత్‌రూమ్‌లో బట్టలుతుకుతూ ఆలోచనలో పడింది. ఏం చేయాలిప్పుడు? ఈ వయసులో పిల్లలు అలాంటివి చూస్తే చెడిపోకుండా వుంటారా? చదువు మీద దృష్టి ఎలా వుంటుంది? ఎన్నో ఆశలు పెట్టుకుని చదివిస్తున్నామే! రచనకు ఎలా చెబితే అర్థమవుతుంది? ఆ పక్కింటావిడకు ఇంట్లో ఏం జరుగుతుందో తెలియదు. భర్త చనిపోతే వచ్చే పెన్షన్ చాలడం లేదని స్కూల్లో చేస్తోంది. 'అల్లుడికి వచ్చజెప్పి పంపకుండా ఆ అమ్మాయిని ఇంట్లో పెట్టుకోవడం ఎందుకు?' అని ఆవిణ్ణి మనసులో కాసేపు తిట్టుకుంది. బట్టలుతకడం అయ్యాక ఇద్దరూ భోజనం చేశారు.

ఆ రాత్రి రమేష్ వూరి నుంచి వచ్చాడు. అతను ముందు రోజు ఆఫీసు పని చూసుకుని ఆదివారం

## నాగార్జున పాట

ఒకప్పటి సినిమాల్లో నటీనటులు ఎవరి పాటలు వారే పాడుకునేవారు. తరువాత కాలం మారి ప్లేబాక్ పాటలు వచ్చాయి. అనంతరం ఎరువు గొంతుకల నటులు వచ్చారు. ఇదిగో మళ్ళీ ఇప్పుడు కాలం మారబోతోంది. రాజేంద్ర ప్రసాద్, చిరంజీవి, ఎస్.వి.కృష్ణారెడ్డి తదితరులంతా ఇప్పటికే సొంతంగా పాటలు పాడేస్తే ఇక తాజాగా 'సీతారామరాజు' చిత్రం కోసం నాగార్జున ఓ పాట పాడేశాడు. ఇక బాలకృష్ణ మాత్రం తానేం తక్కువ తిన్నాడా? త్వరలోనే పాడబోతున్నాడన్నమాట.



వాడు దగ్గర పూళ్ళే వున్న తన తల్లిదండ్రుల్ని చూసి వచ్చాడు. అక్కడి విశేషాలన్నీ చెబుతూ భోజనం చేశారు. మర్నాడు ఉదయం రచన ట్యూషన్‌కి వెళ్ళాక సుధ చిన్న, మొన్న జరిగిందంతా చెప్పింది. తలుపు సందు చూపించింది.

రమేష్ కూడా దీర్ఘాలోచనలో పడ్డాడు. 'రచనకి పదిహేనవ ఏడు వచ్చింది ఈమధ్యే. పిల్లలు చెడిపోవడానికైనా, బాగుపడడానికైనా ఇదే సరైన వయసు. ఇప్పటి వరకూ చక్కగా చదువుకుంటోంది. ఈ ఇంట్లోకొచ్చాక ఇలాంటి సమస్య వచ్చిందేమిటి? ఇంతవరకూ తాము ఏ ఇంట్లో వున్నా సపరేట్‌గా పక్క వాళ్ళతో సంబంధం లేని ఇళ్ళలోనే వున్నారు. ఈ ఇంట్లోనే ఇలా. పోనీ ఇల్లు మారితేనో! మరొక చోట మాత్రం ఇటువంటి సమస్య రాదనేముంది? మన పిల్లకి మనం బుద్ధి చెప్పకోవాలి' అనుకున్నాడు.

రమేష్ ఆరోజంతా ఇంట్లోనే వుండిపోయాడు. సుధ కూడా సెలవు పెట్టింది. రమేష్ ఓనరింటికి వెళ్ళి ఆయన అనుమతితో ఆ రోజే పక్కింటి వాళ్ళింట్లోనేవీ కన్పించకుండా సందుల్లేకుండా గట్టి తలుపు పెట్టించేశాడు. ఇప్పుడు వాళ్ళింట్లో ఏం జరుగుతుందో కన్పించదు. రచన ఇంటికి వచ్చాక ఈ మార్పు గమనించింది.

ఆ రాత్రి భోజనాలయ్యాక రమేష్, సుధ రచనని పిలిచి కూర్చోమన్నారు–

"రచనా! నువ్వు మాకు లేకలేక కలిగిన ఒక్కగానొక్క సంతానానివి. నిన్ను బాగా చదివించాలని మంచి వరుణ్ణి తెచ్చి పెళ్ళి చేయాలని అమ్మా నేనూ శక్తికి మించి శ్రమ పడుతున్నాము. ఈ మధ్య నువ్వు చదువులో డల్ అయిపోతున్నావు. నీ మనసు చదువు మీద లేదని తెలుస్తోంది. ఎందుకో పరధ్యానంగా వుంటున్నావు. మనసును ఇతర విషయాలపైకి మళ్ళించకుండా చదువుపైనే లక్ష్యం చేయి. చిన్నచిన్న ఆకర్షణలకి లోనై బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకోకు" అని హిత బోధ చేశాడు రమేష్.

"ఇంకెప్పుడూ అలా చేయవు కదూ" అని రచన తల నిమురుతూ సుధ అడిగింది.

రచనను ఏదో తప్పు చేసిన అపరాధ భావం తొలిచేస్తోంది. పశ్చాత్తాపం మొదలైంది.

"ఇంకెప్పుడూ అలా చేయను. బాగా చదువుకుని ర్యాంకు తెచ్చుకుంటాను మమ్మీ! నిజంగా డాడీ" అంది'

సుధ, రమేష్‌ల మనసులు తేలికపడ్డాయి.

## ఇవివి ఆత్మ విశ్వాసం

బిగ్ బి గా పేరు సంపాదించిన అమితాబ్ సినిమాకి దర్శకత్వం వహించడటం అనే అరుదైన అవకాశాన్ని పొందిన ఇవివి సత్యనారాయణ, మొదట్లో కొంచెం సందేహించినా తమిళ కాంబినేషన్‌లో వస్తున్న సూర్య వంశ్ సినిమా సక్సెస్ మీద చాలా ఆత్మ విశ్వాసంతో ఉన్నానంటున్నాడు. ఈ మధ్య వచ్చిన అమితాబ్ సినిమాలన్నింటి కంటే ఈ సినిమాలో పాత్ర ఆయనకి అతికినట్టుగా సరిపోతుందంటున్నాడు.



# విన్నపాలు

ఉత్తరం సర్ చిర్నామాకి అర్థం ఉందా వస్త్రాలు సర్
వివస్త్రం మాటేమిటి పటం కట్టటం మాట అట్లా ఉంచు రూపులో పోలిక లేదరివి – ఆ స్నానపు తొట్టిలో డేగాస్ స్నాన సుందరి స్నానమెంతకీ అవదేం నీళ్ళు తరగవు ఒళ్ళు తడవదేమిటి – నేరాన్ని వెదుక్కుంటూ నేరస్థలాన్ని గుర్తుకు తెచ్చుకొంటూంటే నీ దేహాన్ని చూస్తూన్న నా దేహం మధ్యలో మరో ఆంతరిక రూపమేదో భావమై తొంగి తూలుతూంది – గొప్ప గలగల లాడే వెలితి – రచన రోదన – కవిత స్మృతి గీతం – ఊహని మృత్యువు వేటాడుతూ వాస్తువుల్ని శరీరపు లోయల్లోకి విసిరేస్తూంది – చివరికి నీ ముఖ చిత్రం ఓ శిలా విగ్రహం – తలుపులన్నీ బార్లా దీసిన గదిలో బల్లమీద ద్రాక్ష పళ్ళూ సగం ఒలిచిన కమలాకాయీ వెన్న రాసిన కత్తీ బూజుపట్టిన రొట్టే తొణుకుతున్న సీసా గలగలా స్త్రీ రూపంలో మరణించిన ఓ మృత్యువూ మలుపు లేని వీధీ సముద్రంపై సీసాలో చిర్నామా లేని ఓ నిష్ప్రేమ ఉత్తరం ఉరుము గుసగుసలో తేలియాడుతూ

–మో